# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 309 | పేజీలు 11 | వెల 4/- | సోమవారం 27 అక్టోబర్ 2025


# మొంథా తుఫాన్ అలర్ట్








- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించండి
- రోడ్లు, చెరువులు, కాలువ గట్లు దెబ్బతింటే తక్షణ మరమ్మతులు చేయాలి
- రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు పర్యవేక్షణలో ఉంచండి
- పంట నష్టం అంచనా వేయడానికి ఆర్టీజీ - వ్యవసాయ శాఖ సమన్వయం
- సముద్రంలో ఉన్న పడవలను వెంటనే వెనక్కి రప్పించండి
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తీర జిల్లాల్లో మోహరించారు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

# సమాజానికి హానికరమైన ఫేక్ వార్తలు

## తక్షణ చర్యలు తీసుకోవాలి: మంత్రి లోకేష్

- ఫేక్ వీడియోలపై కఠిన చర్యలు
- అసత్య ప్రచారాలకు గట్టి హెచ్చరిక
- రాష్ట్రం ఇచ్చిన ఫ్యాక్ట్ చెక్ గుర్తు
- రాజకీయ మోసం ఆపాలి
- 'బ్లూ బ్యాచ్'పై మంత్రి లోకేశ్ ఆగ్రహం

**అమరావతి, అక్టోబర్ 26(ఎల్లో సింగం):** ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తప్పుడు, ఫేక్ ప్రచారాల ద్వారా ప్రజలను మభ్యపెడుతూ, సమాజంలో అవిశ్వాసాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు.

రాజకీయ ప్రయోజనాల కోసం పక్క రాష్ట్రంలోని ఓ గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఒక ఘటన వీడియోను అరకులో జరిగినట్లు తప్పుడు వదంతులుగా ప్రచారం చేస్తూ, వైకాపా అనుబంధ సోషల్ మీడియాలో ఆ



సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని.

"ఈ 'బ్లూ బ్యాచ్' అబద్ధాల ప్రచారంతో సమాజానికి ప్రమాదకరమైన పరిస్థితిని సృష్టిస్తున్నట్లు స్పష్టం," అని మంత్రి లోకేశ్ ధ్వజమెత్తారు. గతంలో ఇదే వీడియోపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి 'ఫ్యాక్ట్ చెక్' చేసి, నిజ పరిస్థితులను ప్రజలకు వివరించినప్పటికీ, మళ్లీ అదే వీడియోతో అసత్య ప్రచారాలు సాగించడం గంభీర సమస్య అని పేర్కొన్నారు.

అయితే, తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిట్యువల్ అఫెండర్స్' అంటారు. ఇలాంటి వారితో ఒక రాజకీయ పార్టీ లేదా ముఠా పక్కబడుతున్నట్లు అనుమానాలు గలుగుతున్నందున ఆ సంఘటనలను ప్రజలు హఠాత్ నమ్మకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు.

"రాజకీయ లబ్ధికోసం కొందరు వ్యతిరేక ప్రచారాలు చేస్తుండగా, ప్రజలు సవివరంగా విచారించి, నిజాలు తెలుసుకోవాలి," అని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజల మనసులను మోసం చేసే ఫేక్ వార్తలకు సంబంధించి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, సామాజిక శాంతి కాపాడేందుకు నిరంతరం పర్యవేక్షణ జారీ చేస్తున్నట్టు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.


# ఏపీను గ్లోబల్ టెక్ మ్యాప్‌పై నిలిపిన సీఎం చంద్రబాబు దూరదృష్టి

**- నితి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాభ్ కాంత్**

**అమరావతి, అక్టోబర్ 26(ఎల్లో సింగం):** విశాఖపట్నంలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ హబ్ నిర్మించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచ సాంకేతిక కేంద్రాల పటంలో కొత్త స్థానం సంపాదించనుంది. ఈ సందర్భంలో నితి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాభ్ కాంత్ తన ట్వీట్‌లో.. "గూగుల్ యొక్క చారిత్రాత్మక పెట్టుబడితో విశాఖలో భారీ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం సాధ్యమైంది. ఈ పెట్టుబడులను ఆకర్షించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిభ, దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తోంది" అని పేర్కొన్నారు.
సీఎం చంద్రబాబు నాయుడు రీ-ట్వీట్ చేస్తూ.. "మీ స్నేహపూర్వక మాటలకు ధన్యవాదాలు. ఈ విజయానికి అసలైన క్రెడిట్ ఆంధ్రప్రదేశ్ ప్రజలదే.
వారు మాకు సేవ చేసే అవకాశం ఇచ్చారు, 'సువర్ణ ఆంధ్ర' సాధనలో భాగస్వాములయ్యారు. వికసిత్ భారత్ దిశగా ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఆరంభం మాత్రమే - అద్భుతమైన రోజులు ముందున్నాయి" అని తెలిపారు.

# మొంథా తుఫాన్ అలర్ట్

## - యంత్రాంగం సిద్ధం కండి: సీఎం



- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించండి
- రోడ్లు, చెరువులు, కాలువ గట్లు దెబ్బతింటే తక్షణ మరమ్మతులు చేయాలి
- రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు పర్యవేక్షణలో ఉంచండి
- పంట నష్టం అంచనా వేయడానికి ఆర్టీజీ - వ్యవసాయ శాఖ సమన్వయం
- సముద్రంలో ఉన్న పడవలను వెంటనే వెనక్కి రప్పించండి
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బంంంంృందాలు తీర జిల్లాల్లో మోహరించారు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, అక్టోబర్ 26(ఎల్లో సింగం):**
మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి... తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు.

**పవర్ సా, జేసీబీలు, క్రేన్లు సిద్ధం చేయండి :**

రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. అయితే తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.



**సముద్రంలో పడవలు వెనక్కి రప్పించండి :**


మరోవైపు పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని... ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# మొంథా తుపాను హెచ్చరిక.. ప్రభుత్వం అప్రమత్తం

**అమరావతి, అక్టోబర్ 26(ఎల్లో సింగం):**
మొంథా తుపాను రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని హెూంమంత్రి అనిత వివరించారు. ఆధునిక సాంకేతికత, వాయుగుండం ట్రాకింగ్, %జూతీవఒఱఅష్ఱజవ ఎశీసవశ్రీం% ఆధారంగా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, అధికారులు సూచనలు పాటిస్తూ సహకరించాలని హెూంమంత్రి ప్రజలకు హితవచనం ఇచ్చారు.
ఆదివారం తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హెూంమంత్రి అనిత అధికారులు సమీక్ష నిర్వహించారు. సంస్థ ఎండీ ప్రఖర్జైన్ పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వాయుగుండం గమనాన్ని వివరించారు. జిల్లా వారీ ప్రభావిత ప్రాంతాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత, "ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. గంటకు 100 కి.మీ.కు పైగా గాలులు వీచే అవకాశం ఉంది. నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం" అని పేర్కొన్నారు.

**ప్రభుత్వం చేపట్టిన చర్యలు:**

హెలికాప్టర్లు, హెలిప్యాడ్లు సిద్ధం: ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి అత్యవసర పరిస్థితులైనా ప్రతిస్పందన కోసం హెలికాప్టర్లు, హెలిప్యాడ్లు, నౌకాదళ సేవలు సిద్ధంగా ఉన్నాయి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నుంచి అదనపు హెలికాప్టర్లను మళ్లీ అందించేందుకు ఏర్పాట్లు చేశారు.
తీర ప్రాంత ప్రజల రక్షణ: 14 బోట్లు, మత్స్యకారుల రక్షణ, లైఫ్ జాకెట్లు, హెల్ప్‌ఫుల్ పరికరాలు సిద్ధంగా ఉంచారు.




ఇన్ఫ్రాస్ట్రక్చర్ సురక్షణ: బలహీన రోడ్లు, వంతెనలు, కల్వర్టులను గుర్తించి తక్షణం మరమ్మతులుబీ చెరువులు, జలాశయాల తనిఖీ, ఇసుక బస్తాలతో గట్లు పటిష్ఠం.
అత్యవసర కేంద్రాలు: స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలను అత్యవసర పునరావాస కేంద్రాలుగా ఉపయోగించేందుకు ఏర్పాట్లు.
ప్రజల రవాణా: ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంచి, ప్రజలను రక్షణ కేంద్రాలకు తరలించడానికి సిద్ధం.
వైద్య సహాయం: ఆసుపత్రుల్లో మందులు, టీకాలు, అంబులెన్సులు, మొబైల్ మెడికల్ యూనిట్లు, వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం.
ఆహార, ఇంధన నిల్వలు: మారుమూల ప్రాంతాల్లో పౌరుల కోసం ఆహార ధాన్యాలు, ఇంధన నిల్వలు సిద్ధం.

**కంట్రోల్ రూమ్ మరియు హెల్ప్‌లైన్:**

ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. ప్రజలు ఏవైనా అత్యవసర సమస్యలు ఎదుర్కుంటే కింది నంబర్లకు ఫోన్ చేయవచ్చు:
రాష్ట్రస్థాయి కంట్రోల్ నెంబర్లు: 112, 1070, 1800 425 0101
శ్రీకాకుళం: 08942-240557, విజయనగరం: 08922-236947, విశాఖపట్నం: 0891-2590102 /100, అనకాపల్లి: 08924-222888, కాకినాడ: 0884-2356801, కోనసీమ: 08856-293104, పశ్చిమ గోదావరి: 08816-299181, కృష్ణా: 08672-252572

**విద్యుత్ శాఖ అప్రమత్తత:**

తుపాను ప్రభావం ఎదుర్కొనడానికి విద్యుత్ శాఖ సిబ్బంది 24/7 అందుబాటులో ఉంటారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మూడు రోజులు సెలవులు రద్దు చేసి, డిస్కంల్ సిబ్బందిని యుద్ధప్రాతిపదికన సిద్ధం చేశారు. కిందపడిన కరెంటు తీగలు, స్తంభాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి విద్యుత్ సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నం-1912 ద్వారా సమాచారం అందించాలి.

**హై అలర్ట్ సూచనలు:**

**ప్రభావిత ప్రాంతాల ప్రజలు:**

ఇంటి లోపలే ఉండండి, గంటకు 100 కి.మీ. పైగా గాలి ఉంటే బయటకు వెళ్లవద్దు. ప్రభుత్వ సూచనలు పాటించండి, అత్యవసర పరిస్థితులలోనే బయటకు రండి. సమీప పునరావాస కేంద్రాల సమాచారం తెలుసుకోండి, అప్రమత్తంగా ఉండండి.

# శవాలపై రాజకీయం.. రాబందులా వైసీపీ!

- సత్యమేవ జయతేనా? అసత్యమేవ వైసీపీ!
- శవాలపైనా షో.. సాక్షి-వైసీపీ దారుణం
- దుర్ఘటనను రాజకీయాలుగా మలిచిన వైసీపీ
- సత్యం పేరుతో అసత్యం పండగ
- శవాలమీద షో! వైసీపీ సిగ్గు ఎక్కడ?
- విలువలేని రాజకీయాలు సరికాదు' అంటూ బైరెడ్డి ఆగ్రహం

**నంద్యాల, అక్టోబర్ 26(ఎల్లో సింగం):** నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కర్నూలు బస్ ప్రమాద ఘటనపై వైసీపీ మరియు సాక్షి మీడియా తీరును తీవ్రంగా విమర్శించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల దేశమంతా సంతాపంలో మునిగిపోయిన ఈ సమయంలో కూడా, వైసీపీ మరియు సాక్షి మీడియా శవాలపై రాజకీయాలు చేయడం దారుణమని ఆయన విమర్శించారు.
శవాలపై వాలే రాబందుల మాదిరిగా వైసీపీ వ్యవహరిస్తోందని బైరెడ్డి శబరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
"సత్యమేవ జయతే" అనే పేరుతో సాక్షి మీడియా అసత్య కథనాలు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. కల్తీ మద్యం సేవించిన బైకర్ వల్లే ప్రమాదం జరిగిందన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, దురుద్దేశపూర్వక ప్రచారం మాత్రమేనని చెప్పారు. లైసెన్స్ వైన్ షాప్ నుంచే మద్యం కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.
మహిళ అయిన భారతీ నడుపుతున్న సాక్షి మీడియాలో నిజాలకంటే అవాస్తవాలకే స్థానం ఉందని ఆయన విమర్శించారు. ప్రజల సానుభూతిని దోచుకునేందుకు, రాజకీయ లాభం కోసం వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందని, అందుకే గత ఎన్నికల్లో పార్టీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయని వ్యాఖ్యానించారు. ఇంకా ఇలాంటి అసత్య ప్రచారం కొనసాగితే, భవిష్యత్తులో ఆ ఒక్క సీటు కూడా రాదని హెచ్చరించారు.
బైరెడ్డి శబరి మాట్లాడుతూ, "ఇలాంటి దారుణ ఘటనలపై రాజకీయాలు చేయడం అనాగరికం. బాధలో ఉన్న కుటుంబాల మనోభావాలను గౌరవించాలి. విలువలేని రాజకీయాలు సరికావు" అని వ్యాఖ్యానించారు.






# మానవత్వం ఎక్కడ పోయింది?

## - విలవిలలాడుతున్న వికలాంగ అధికారి

- వికలాంగుడైన మాజీ ప్రభుత్వ అధికారి ఈ.ఎల్. బిల్లు, పెన్షన్ కోసం నెలల తరబడి ఎదురుచూపులు
- ప్రజాసేవ చేసిన వికలాంగ అధికారి.. ఇప్పుడు జీవనం కోసం పోరాటం!"
- 30 ఏళ్ల ప్రజాసేవ తర్వాత పెన్షన్, ఈ.ఎల్. బిల్లుల కోసం పోరాటం
- భార్య ఉద్యోగం పోయింది, భర్తకు పెన్షన్ రాలేదు.. ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న కుటుంబం
- సేవ చేసిన చేతికి నిర్లక్ష్యం బహుమతి.. ఇది మానవత్వం వైఫల్యం
- ముఖ్యమంత్రి, ఫైనాన్స్ శాఖ మానవతా దృష్టితో స్పందించే సమయం ఇది

*"ప్రజల కోసం ముప్పై ఏళ్లు అంకితభావంతో పనిచేసిన వికలాంగుడైన మాజీ ప్రభుత్వ అధికారి.. ఇప్పుడు తన జీవితానికి పోరాడుతున్నాడు! పెన్షన్, E.L. బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండగా, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో విలవిలలాడుతున్న భోగి వెంకట సత్యనారాయణ జీవితం.. మానవత్వం కోల్పోయిన ప్రభుత్వ వ్యవస్థకు ప్రతీకగా మారింది. ఒకప్పుడు ప్రజలకు సేవ చేసిన అధికారి, ఇప్పుడు అదే వ్యవస్థ చేతుల్లో నిర్లక్ష్యానికి బలైపోవడం – గుండె చెండాడే సత్యం! ఫైనాన్స్ శాఖ, గవర్నర్ కార్యాలయం మానవతా దృక్పథంతో స్పందించి, ఆయనకు తక్షణ సహాయం అందించాల్సిన సమయం ఇది."*





**విజయవాడ, "ఎల్లో సింగం" ప్రత్యేక ప్రతినిధి:** సేవలో ఉన్నప్పుడు ప్రజలకు, ప్రభుత్వానికి అంకితభావంతో పని చేసిన ఒక ప్రభుత్వ అధికారి ం రిటైర్మెంట్ తర్వాత వ్యవస్థ నిర్లక్ష్యంతో జీవన యుద్ధం చేస్తున్నాడు! ఇది కేవలం ఒక వ్యక్తి కథ కాదు... ఇది ఒక వ్యవస్థ మానవతా వైఫల్యానికి ప్రతిబింబం.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, ప్రజాసంబంధాల శాఖలో (I&PR Department) విశిష్టంగా సేవలందించిన మాజీ స్పెషల్ ఆఫీసర్ భోగి వెంకట సత్యనారాయణ ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో విలవిలలాడుతున్నారు.
న్యూఢిల్లీలోని ఏపీ ఇన్ఫర్మేషన్ సెంటర్ లో స్పెషల్ ఆఫీసర్ గా పని చేస్తూ జనవరి 2025లో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఆయన, మార్చి నెలలో జరిగిన పెద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలతో చికిత్స పొందారు. రైట్ హిప్ వద్ద బాల్ అండ్ రాడ్ ఆపరేషన్ చేయించుకోవడంతో గడచిన నెలలుగా కదలికలు కూడా కష్టమైన పరిస్థితిలో ఉన్నారు.
చికిత్సకు దాచుకున్న డబ్బంతా ఖర్చైపోవడంతో కుటుంబ పోషణకే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
పరిస్థితి దారుణంగా ఉండగా, ఆయన పెన్షన్ పత్రాలు ఇప్పటికీ Accountant General కార్యాలయం నుంచి క్లియర్ కాలేదు. అంతేకాక, ఆయన Earned Leave Encashment బిల్లులు (బిల్లు నెంబర్స్: 2025-847965, 2025-851306) జూన్ 2025 నుంచి ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో పెండింగ్‌లోనే ఉన్నట్లు సమాచారం. ఒక వికలాంగ రిటైర్డ్ అధికారి జీవనాధారంగా ఎదురుచూస్తున్న ఈ బిల్లులు ఇంకా ఆమోదం పొందకపోవడం.. వ్యవస్థ మానవత్వం కోల్పోయిందని చెప్పక తప్పదు.
ప్రస్తుతం ఆయన విజయవాడలో ఒక ఫ్లాట్‌లో నివసిస్తూ, నెలకు రూ.33,000/- ఈఎంఐ చెల్లించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, గత నాలుగు నెలలుగా బ్యాంకు ఈఎంఐ లు చెల్లించలేకపోతున్నారు. బ్యాంకు వాళ్లు ఇంటికి వచ్చి తాళం వేస్తాము ఖాళీ చేయనని ఒత్తిడి చేస్తున్నారు..
30 ఏళ్లుగా కష్టపడి సేవలందించిన ప్రభుత్వ అధికారి, అది కూడా వికలాంగుడిగా ఉన్న వ్యక్తి, తన చివరి రోజుల్లో ఇంత ఆర్థిక కష్టాల్లో ఉండడం ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన విషాదకర అంశంగా మారింది.

### ఏ-కుటుంబం ఎదుర్కొంటున్న మరో దెబ్బ...!

సత్యనారాయణ భార్య సుంకురు మాధవి రాణి, 2019 జూలై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బంగ్లాలో అవుట్‌సోర్సింగ్ Translator గా పనిచేస్తున్నారు. అయితే ఆమె భర్తకు పెద్ద ప్రమాదం జరిగిన తర్వాత 20 రోజుల సెలవు తీసుకుని భర్త సేవలో పాల్గొన్నారు. సెలవు ముగిసిన తర్వాత తిరిగి విధుల్లో చేరడానికి వెళ్తే "ప్రస్తుతం మీ సేవలు అవసరం లేవు, అవసరమైతే పిలుస్తాము"
అంటూ ఆఫీసు అధికారులు ఆఫీసు లోపలకి కూడా రానివ్వకుండా బయట నుంచే పంపించారు.
అప్పటినుంచి ఆమెను విధుల్లోకి తిరిగి పిలవలేదు. జీతం కూడా నిలిపివేశారు. ఇటు భర్తకు పెన్షన్ లేదు, ఈ.ఎల్. బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటు భార్య ఉద్యోగం పోయింది. ఇద్దరూ ఇప్పుడు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
ఒకప్పుడు ప్రభుత్వ వ్యవస్థలో భాగంగా ఉన్న ఈ దంపతులు, ఇప్పుడు అదే వ్యవస్థ చేతుల్లోనే నిరాశ్రయులైపోవడం.

### సిస్టమ్ మానవత్వం కోల్పోయిన దుస్థితికి ప్రతీక

"మీడియా"తో భోగి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ, "నా ఈ.ఎల్. బిల్లులు ఆమోదం పొందేలా ఫైనాన్స్ శాఖ దయచేసి వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే పెన్షన్ కూడా వెంటనే రిలీజ్ చేయాలని నేను రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ఆర్థిక శాఖ అధికారులకు విన్నవించుకుంటున్నాను" అని తెలిపారు అలానే నా భార్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం లో తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గవర్నర్ కార్యాలయాన్ని కోరుతున్నట్లు తెలియజేశారు.
-మానవతా దృక్పథం అవసరం – చర్య తీసుకోవాలి: ఇలాంటి సందర్భాల్లో ఫైనాన్స్ శాఖ, గవర్నర్ సచివాలయం వంటి సంస్థలు మానవతా దృష్టితో స్పందించాలి. ఒక వికలాంగ మాజీ అధికారి, ఆయన భార్య ఇద్దరూ జీవన పోరాటం చేస్తున్న ఈ స్థితిలో, ఫైనాన్స్ శాఖ బిల్లులు ఆమోదించి, పెన్షన్ విడుదల చేయడం – కేవలం ఒక ఫైల్ క్లియర్ చేయడమే కాదు, ఒక కుటుంబం బతుకు నిలబెట్టడమే.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఫైనాన్స్ శాఖ మంత్రి గారు, ప్రధాన కార్యదర్శి గారు – ఈ అంశాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి,
- భోగి వెంకట సత్యనారాయణ ఈ.ఎల్. బిల్లులు తక్షణమే ఆమోదించాలి,
- ఆయనకు పెన్షన్ వెంటనే విడుదల చేయాలి,
- ఆయన భార్య సుంకురు మాధవి రాణిని గవర్నర్ బంగ్లా డ్యూటీకి తిరిగి పిలవాలి.

సర్కారు ఉద్యోగి సేవలు ముగిసిన తర్వాత కూడా, ఆ సేవలకు తగిన గౌరవం ఇవ్వకపోతే ం ప్రజా వ్యవస్థలో మానవతా విలువలు ఎక్కడ మిగులుతాయి..?
"వికలాంగుడైనా, ప్రజాసేవలో నిలదొక్కుకున్న అధికారి"కి ఈ విధంగా ఎదురవుతున్న నిర్లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చ కాదా....?

***ప్రజాసేవకులు గౌరవం కోల్పోకూడదు. మానవతా దృక్పథంతో స్పందించడమే – నిజమైన "గుడ్ గవర్నెన్స్" లక్షణం***

# అధికారులంతా అందుబాటులో ఉండాలి !

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మొంథా తుఫాన్ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. తుఫాన్ నేపథ్యంలో పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో పాటు జిల్లా అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని, పునరావాస చర్యలను కూడా పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లను 112,1070,18004250101 విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి !

## మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మైంథా తుఫాన్?పై మన్యం మరియు అల్లూ రు జిల్లా కలెక్టర్లతో ఆదివారం మంత్రి సంధ్యారాణి సెట్ కాన్ఫరెన్స్ లో మాట్లాడా రు. ఈ మేరకు మంత్రి సంధ్యారాణి మాట్లా డుతూ రెండు జిల్లాల్లో సోమవారం జరిగే గ్రీవెన్స్ ను రద్దు చేయాలని సూచించారు. అలాగే అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సంధ్యారాణి సూచించా రు. విద్యార్థుల భద్రత దృష్ట్యా అవసరమైతే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని అధికారులకు ఆదేశించారు.వాగులు, వంక లు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించా లని.కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి మంత్రి సంధ్యారాణి తెలిపారు.రైతులు, మత్స్య కారులు ముంద స్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సహా యక చర్యలు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సంధ్యారాణి పేర్కొ న్నారు...

# పోలీసు శాఖ వారి సేవలు అభినందనీయం..





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి మండలంలోని పారాది గ్రామం వద్ద వరద ఉద్ధృతి వలన తాత్కాలిక వంతెన మీదుగా ప్రవహిస్తున్న నీటి కారణంగా భారీ వాహనాలను సైతం పాత బ్రిడ్జ్ పైనుండి పంపిస్తున్నారు.ఈ క్రమంలో కలిగిన ఇబ్బందులను పరిష్కరించేందుకు, అప్పటికప్పుడు క్రేన్ ను తెప్పించి తమ సిబ్బందితో కలిసి,అప్పటికప్పుడు క్రేన్ ను తెప్పించి తమ సిబ్బందితో కలిసి, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ బొబ్బిలి పట్టణ సీఐ కటకం.సతీష్ ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ బొబ్బిలి పట్టణ సీఐ కటకం.సతీష్ కుమార్ సూచనలు మేరకు ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఈ సమయంలో కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం బొబ్బిలి పోలీస్ వారి సేవలకు అభినందనీయమని ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు...

# ఎమ్మెల్యే తో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ భేటీ !



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకరరావు ఎమ్మెల్యే బేబినాయన తో ఆదివారం రాత్రి బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఛాంబర్ లో భేటీ అయ్యారు.ఈమేరకు బొబ్బిలి పట్టణానికి సువర్ణముఖి నది నుంచి త్రాగునీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన చేస్తున్న కృషిలో భాగంగా ఆదివారం పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకరరావు ఈ పనులను త్వరితగతిన ప్రారంభించాలనే ఉద్దేశంతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో మూల పడిపోయిన ప్రాజెక్టును (విలువ: రూ123 కోట్లు) ఎమ్మెల్యే బేబినాయన ప్రాణంపోసి తిరిగి ఆచరణలో పెట్టే ప్రయత్నంలో భాగంగా ఆదివారం పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకరరావు పరిశీలించారు. త్వరలోనే బొబ్బిలి పట్టణ ప్రజలకు ప్రతి ఇంటికీ త్రాగు నీటి సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే బేబినాయన కు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ, ఎస్ఈ , బొబ్బిలి పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి , ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు...

## ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా MSME కొరకు ప్రభుత్వం నిర్ణయం ఎలా తీసుకుంటుంది

### జిందాల్ నిర్వాసితుల అభ్యంతరం



శృంగవరపుకోట, ఎల్లో సింగం
18 సంవత్సరాల క్రితం జిందాల్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్ కోసం తీసుకున్న భూమిని, భూమి కోల్పోయిన నిర్వాసితుల అనుమతి లేకుండా %మీవీజు% కోసం ఎలా భూమిని బదలాయిస్తారని జిందాల్ నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆదివారం బొడ్డవర లో జరుగుతున్న నిర్వాసితుల ఆందోళనలో నిర్వాసితులు మాట్లాడుతూ కంపెనీ కడతానని ఆ రోజు మా వద్ద తీసుకున్న భూమిని ఎటువంటి కంపెనీ కట్టనందున తిరిగి మాకు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వానికి MSME లు కట్టే ఆలోచన ఉంటే నిర్వాసితుల భూమి తిరిగి నిర్వాసితులకు ఇచ్చి మరలా నిర్వాసితుల నుండి ఇప్పుడున్న రేట్ల ప్రకారం భూమి సేకరించి వారికి నష్టపరిహారం ఇస్తే కానీ అంగీకరించేది లేదని హెచ్చరించారు. ఇప్పుడు ఉన్న రేట్ల ప్రకారం నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే ఎంఎస్ఎంఇ ల ఆలోచన చేయాలి అని, అంతవరకు జిందాల్ కోసం సేకరించిన భూమి చట్టం ప్రకారం నిర్వాసితులకే దక్కుతుంది అన్నారు.కనుక తమ భూమి తమకి ఇచ్చేవరకు అంగీకరించేది లేదని హెచ్చరించారు.తమ కి న్యాయం జరిగే వరకూ నిరసన దీక్షలు కొనసాగుతాయి అని, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని అన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలకు ప్రాధాన్యం

గోరంట్ల/శ్రీసత్యసాయి,ఎల్లో సింగం
పార్టీ, నామినేటెడ్ పదవులతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గోరంట్ల మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బీసీలకు టీడీపీతోనేఆర్, రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. బీసీల మనోభావాలకు గౌరవమిస్తూ, విశ్వకర్మ జయంతి, వాల్మీకి జయంతి, కనకదాస జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రేనాటి యోధుడు, అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య దాష్టీకాలను ఎదిరించి మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికిన వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఈ ఏడాది జనవరి 11న ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీల ఆత్మగౌరవానికి సీఎం చంద్రబాబు ఎప్పుడూ ప్రాధాన్యమిస్తూ ఉంటారన్నారు. ఈ క్రమంలో బీసీల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో అత్యధికంగా లబ్ధి పొందేది బీసీలేనన్నారు. పెనుకొండలో కూటమి అభ్యర్థిగా తన విజయంలో వడ్డెర సామాజిక వర్గీయులు కీలక భూమిక పోషించారని కొనియాడారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలకు ప్రాధాన్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లోనూ వడ్డెర నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించామన్నారు. వడ్డెరలకు క్వారీ కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లతో పాటు సీనరేజ్ ఫీజులో 50 శాతం రాయితీ కూడా అందిస్తామన్నారు. వడ్డెరలను ఎస్టీలో చేర్చే అంశం సీఎం చంద్రబాబునాయుడు దృష్టిలో ఉందన్నారు. వడ్డెరలను అన్ని విధాలా అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు.

### విద్యతోనే ముందంజ

వడ్డెరలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే విద్య తప్పనిసరి అని మంత్రి సవిత వెల్లడించారు. వడ్డెరలు తమ బిడ్డలను ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించాలన్నారు. వడ్డెర సామాజిక వర్గీయుల వినతి మేరకు తన తండ్రి పేరు మీద ఉన్న ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా సొంత నిధులతో గోరంట్ల మండల కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షులు శేఖర్ సాహు, టీడీపీ సీనియర్ నాయకులు దేవళ్ల మురళి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వడ్డెర సామాజిక వర్గీయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ ప్రచారాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిన వైసీపీ

**-విషాదాన్ని కూడా రాజకీయంగా వాడుకోవడం వైసీపీ నైజం**

**-శివశంకర్ లైసెన్స్ షాపులోనే మద్యం తాగినట్టు సీసీ ఫుటేజ్ స్పష్టమైన ఆధారాలు - సాక్షి ఫేక్ ప్రచారం బట్టబయలు**

**- ఎమ్మెల్యే నజీర్ అహ్మద్**

వైసీపీ పార్టీ పూర్తిగా ఫేక్ ప్రచారాలకు ప్రతీకగా మారిపోయిందని.. అబద్ధాలను నిజాలుగా చూపించి, నిజాలను దాచిపెట్టడం వైసీపీకి నిత్యకృత్యంగా మారిందని గుంటూరు తూర్పు శాసనసభ్యుల నజీర్ అహ్మద్ మండిపడ్డారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...." కర్నూలు జిల్లా పెద్ద టేకూరు సమీపంలో జరిగిన దుర్ఘటనలో 19 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం అందేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, సహాయక చర్యలు చేపట్టే విధంగా ఆదేశించారు. కానీ ఈ ఘటనను రాజకీయంగా వాడుకుంటూ, ఫేక్ ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం వైసీపీ చేస్తున్న తీరు అత్యంత దురదృష్టకరం. వాస్తవాలను పూర్తిగా విస్మరించి, సాక్షి వంటి వైసీపీ అనుబంధ మీడియా సంస్థలు "బెల్ట్ షాప్‌లో మద్యం తాగి ప్రమాదం" అనే అబద్ధపు కథనాలు ప్రచారం చేయడం బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**బెల్ట్ షాపులో కాదు ప్రభుత్వ లైసెన్స్‌డ్ షాపులోనే శివ శంకర్ మద్యం కొనుగోలు :**

"ప్రమాదానికి కారణమైన వ్యక్తి శివశంకర్ సాయంత్రం 7 గంటలకు మరియు 8:20 గంటలకు పెద్దటేకూరులోని లైసెన్స్ రేణుక ఎల్లమ్మ వైన్స్ షాప్‌లో మద్యం కొనుగోలు చేశాడు. ఈ విషయానికి సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్ కూడా అందుబాటులో ఉంది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన లైసెన్స్ షాప్‌ద్వారానే ఆ మద్యం అమ్ముడైనది. అది కల్తీ మద్యం కాదు. ఈ విషయాలు అన్ని నేను చెప్పడంలో ఎక్సైజ్ శాఖ అధికారులే తేల్చారు. అయినప్పటికీ, వైసీపీ నేతలు బెల్ట్ షాప్‌లు, కల్తీ మద్యం పేరుతో అబద్ధపు కథనాలు ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు" అని మండిపడ్డారు.

**ఫేక్ ప్రచారాలు చేయడం వైసీపీకి అలవాటు:**

"ప్రజల భావాలతో ఆడుకోవడం, విషాద ఘటనలను రాజకీయ లాభం కోసం వాడుకోవడం వైసీపీకి అలవాటుగా మారిపోయింది. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రమాదం నుండి వివేకానందరెడ్డి హత్య దాకా, అమరావతిపై చేసిన తప్పుడు ప్రచారం నుండి "పింక్ డైమండ్" కల్పిత కథల దాకాఅంతా అబద్ధ ప్రచారాలే వైసీపీ రాజకీయాల మూలం. ఈ ఘటనలో ప్రభుత్వం పారదర్శకంగా, వేగంగా స్పందించింది. బాధితులకు ఉత్తమ వైద్యం అందించడమే కాకుండా, పునరావాస చర్యలు కూడా ప్రారంభమయ్యాయి. అయినా కూడా వైసీపీ సైకో సోషల్ మీడియా బృందం అబద్ధాల ఆధారంగా ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న సురక్ష యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్ ట్రాక్ చేయగలుగుతున్న విధానం ఈ ప్రభుత్వం ప్రజల ప్రాణ భద్రత పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం. కానీ గతంలో వైసీపీ పాలనలో కల్తీ మద్యం వల్ల 30,000 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు ఈరోజు ఫేక్ ప్రచారం చేసే నాయకులు ఎక్కడ ఉన్నారు?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటువంటి దుర్ఘటనలపై అబద్ధపు ప్రచారం చేయడం, రాజకీయ లాభం కోసం ప్రజల ప్రాణాలను వాడుకోవడం ఎప్పటికీ సమంజసం కాదని స్పష్టం చేశారు. అలాగే ఫేక్ ప్రచారాలను నమ్మొద్దని, వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా నిజం ఎప్పుడూ వెలుగులోనే ఉంటుందని ఆయన అన్నారు.

## ముద్దు కృష్ణ కుటుంబానికి 25 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం డిమాండ్!!

తిరుపతి (ఎల్లో సింగం)

శ్రీ పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల హాస్టల్లో ఈరోజు ఉదయం డ్యూటీ సమయంలో కుక్ గ పనిచేస్తున్న టి.ముద్దు కృష్ణ మరణించడం బాధాకరమని, అతని కుటుంబానికి సిఐటియు తరపున ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు సిఐ టీయూ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం హాస్టల్ లో డ్యూటీ చేస్తున్న సమయంలో ఆవిరి ముఖానికి కొట్టడంతో అస్వస్థతకు గురైన వెంటనే గుండెపోటు వచ్చిందని తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మరణించారని పేర్కొన్నారు. డ్యూటీ సమయంలో పని ఒత్తిడి కారణంగానే ఇలాంటి మరణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సిబ్బంది లేకపోవడం, ఒత్తిళ్ల కారణంతోనే మరణించాడని పేర్కొన్నారు.ఇప్పటికే నలుగురు డ్యూటీ సమయంలో గుండెపోటుతో మరణించారని గుర్తు చేశారు. దాదాపు పదిమందికి పైగా రిటైర్డ్ అయ్యారని, వారు చేసే పని సొసైటీ ద్వారా పనిచేస్తున్న సిబ్బందిపై పడుతున్న కారణంగానే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. పని ఒత్తిడితో డ్యూటీ చేయలేక అల్లాడిపోతున్నారని, ఇష్టం ఉంటే చేయండి, లేకపోతే వెళ్లిపోండి అంటూ వేధింపులు కూడా ఎక్కువ అయ్యాయని తెలిపారు. టి. ముద్దు కృష్ణ కుటుంబానికి 25 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు టి.సుబ్రమణ్యం సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

## స్వర్ణముఖి నదిని పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**-తిరుపతి రూరల్ మండలం పరిధిలోని దుర్గ సముద్రం గ్రామం వద్ద స్వర్ణముఖి నది స్థితిపై సమీక్ష**



తిరుపతి (ఎల్లో సింగం)

లి గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది తుడా ఛైర్మన్‌ను కలసి పలు అభ్యర్థనలు చేసిన గ్రామస్తులు దుర్గ సముద్రం నుంచి చిగురువాడ దక్షిణపు కండ్రిగ వరకు చెక్ డ్యాం ఏర్పాటుకు గ్రామస్తుల వినతులను శ్రద్ధగా విని తగిన చర్యలు తీసుకుంటామని హామీ.రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మొంథా తుపాన్ తీవ్ర వయగుండము గా మారి భారీ వర్షలు, గాలులు వీస్తాయి

### ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం జిల్లా ప్రజానికాని ముఖ్య విజ్ఞప్తి బంగాళాఖాతాం లో ఏర్పాడిని ""మొంథా తుపాన్ ""కారణంగా ప్రజలు అందరు మూడు రోజులు అనగా ఈరోజు నుండి బుధవారం వరకు ప్రజలు అందరు అప్రమత్తముగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయట ఎవరు తిరగరాదని, చెట్లు దగ్గర, కరెంటు స్థంబాలవద్ద, ఎవరు ఉండరాడని, మూడురోజులు కు సరిపడా వంటచెరుకు మరియు గ్యాస్ సిలండర్లు, జాగ్రత్త పెట్టుకో వాలని ఇంట్లో ఉన్న ఇన్వేట్టర్లు ఛార్జింగు లో పెట్టుకోవలని, కొవ్వత్తులు,ఛార్జింగ్ లైట్లు దగ్గర ఉంచుకోవలని, కోచిన పంటను జాగ్రత్త గా దాచుకోవలని చెరువులు దగ్గరకి నీటి కుంటల వద్దకు పిల్లలను వెల్ల కుండా చూడాలిని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## 27 నుంచి 29 వరకు అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలకు సెలవు

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 27 నుంచి 29 వరకు సెలవులను ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు విద్యా శాఖాధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు ఆదివారం విడుదల చేసిన కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. కావున దీన్ని గమనించాలని, విద్యార్థులు ఆరుబయట తిరగరాదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## మొంథా తుపాను ప్రభావం...27 నుంచి 29 వరకు పాఠశాలలకు సెలవులు !

### జిల్లా కలెక్టర్ ఎస్ రామ్ సుందర రెడ్డి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

విజయనగరం జిల్లాలో ఈనెల 27 నుంచి ఈదురు గాలులు వీస్తాయని, ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావొద్దని జిల్లా కలెక్టర్ ఎస్ రామ్ సుందర రెడ్డి సూచించారు. ఆదివారం తుఫాను ప్రభావంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఈనెల 27 నుంచి 29 వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. మొంథా తుపానును ఎదుర్కోవడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మొంథా తుపానును ఎదుర్కోవడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా డివిజన్ మండల మున్సిపాలిటీ స్థాయిలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ రామ్ సుందర రెడ్డి పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి చైర్మన్ కు అభినందలు తెలిపిన తపసి మురళి రెడ్డి



తిరుపతి (ఎల్లో సింగం)

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీసులతో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న ,సాయి కోటి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి

# 'మొంథా' తుపాను దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయండి

**-ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ కు మంత్రి కందుల దుర్గేష్ సూచన**
**-ఎర్రకాలువ ముంపు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, పంట నష్టపోకుండా రైతాంగానికి మార్గదర్శకత్వం అందించాలని మంత్రి దుర్గేష్ ఆదేశాలు జారీ**

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం న్యూస్

రాజమహేంద్రవరం: 'మొంథా' తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా "మొంథా" తుఫాన్ పై ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి సూచించారు. తుఫాన్ ప్రభావం, తీవ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా జిల్లా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిత్యావసర వస్తువులకు, తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సహాయక చర్యలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల ఎర్రకాలువ ముంపుకు పంట నష్టపోకుండా రైతాంగాన్ని అప్రమత్తం చేయాలని, రైతాంగాన్ని అప్రమత్తం చేయాలని, ఎర్రకాలువ గట్లు తెగకుండా పటిష్ట పరిచేందుకు ముందస్తుగా



అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురికాకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

## అవనిగడ్డ డి.ఎస్.పి విద్యా శ్రీ, జగదీష్ ల వివాహానికి హాజరైన విక్కుర్తి

తణుకు:ఎల్లో సింగం న్యూస్

అవనిగడ్డ డి.ఎస్.పి తాళ్లూరి విద్యా శ్రీ, జగదీష్ ల వివాహానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు హాజరయ్యారు.ఉండ్రాజవరం మండలంలోని పాలంకి గ్రామానికి చెందిన తాళ్లూరి శ్రీనివాసరావు, ఝాన్సీ లక్ష్మి దంపతుల కుమార్తె, అవనిగడ్డ డిఎస్పీగా పనిచేస్తున్న విద్యా శ్రీ అలాగే విశాఖపట్నం వాస్తవ్యులు వీరి నాయుడు, నూక రత్నం దంపతుల కుమారుడు జగదీష్ లకు తణుకు బైపాస్ రోడ్ లోని శ్రీ భోగవల్లి బాపయ్య - అన్నపూర్ణ కమ్మవారి కల్యాణ మండపంలో ఆదివారం రాత్రి వివాహం జరిగింది.వివాహానికి హాజరైన విక్కుర్తి శ్రీనివాస్ వధువరులు జగదీష్, విద్యా శ్రీ దంపతులను ఆశీర్వదించారు.గతంలో కృష్ణా జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తించిన గంగాధరరావు వివాహానికి రాగా ఆయనతో శ్రీనివాస్ కొద్దిసేపు మర్యాద పూర్వకంగా మాట్లాడారు.





ఈరోజు కుప్పం మండలం రూరల్ పార్టీ ప్రెసిడెంట్ రాజగోపాల్ గారికి మల్లానూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు కళై సెల్వం రాజ్ కుమార్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గౌరవ పదంగా సన్మానించడం జరిగింది ఆయన ఇంకా మరెన్నో పదవులు అందుకోవాలననీ దేవుని ప్రార్థిస్తున్నాను ఇందులో భాగంగా మల్లానూరు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఎక్స్ సర్పంచ్ రామచంద్రన్ కోక్లెస్టర్ మాజీ ఎంపీటీసీ విభ్యుషన యూనిట్ ఇంచార్జ్ దాము పార్టీ ప్రెసిడెంట్ రమేష్ బీసీ సెల్ అధ్యక్షులు ప్రకాష్ బూత్ ఇన్చార్జిలు వెంకటేష్ నాగు సుభాష్ మాజీ బూత్ ఇంచార్జ్ రాజకుమార్ యువత అధ్యక్షులు సుధాకర్ గణేష్ కే రమేష్ అన్న వెంకటప్ప పులి కుట్టిన నాయకులు కార్యకర్తలు అందరూ కలుసుకోవడం జరిగింది జై టిడిపి జై తెలుగుదేశం

## మొంథా' తుఫాన్ దూసుకొస్తోంది

**-ప్రజలు అప్రమత్తంగా ఉండండి**
**-అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టండి**
**-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు (ఎల్లో సింగం)

'మొంథా' తుఫాన్ దూసుకొస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు. అంతేకాకుండా ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడి, క్రమంగా పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో. ఢిల్లీ ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.అప్రమత్తమయ్యారు. ఈ తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.తుఫానును ఎదుర్కోవడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఎంపీ ఆదేశించారు. తుపాను వల్ల కలిగే నష్టం అంచనా, పరిహారం, దాని



పంపిణీ, పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు ప్రత్యేక అధికారులు తమ విధులను సక్రమంగా కొనసాగించాలని సూచించారు. ప్రస్తుతం, వాయుగుండం విశాఖపట్నానికి 920 కి.మీ, కాకినాడకు 920 కి.మీ, పోర్టుబ్లెయిర్‌కు 510 కి.మీ, చెన్నైకి 890 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ అధికారుల ద్వారా తెలుస్తోందని చెప్పారు. ఇది క్రమంగా బలపడి తుపానుగా మారే అవకాశం ఉన్నందున ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.ఈతకు వెళ్లి గల్లంతైన వారి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు బాధితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవను అభినందించిన ఎంపీ దగ్గుమళ్ళ**

చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, వేదాంత పురానికి చెందిన నలుగురు బాలురు సరదాగా ఈత కెళ్ళి స్వర్ణముఖి నదిలో గల్లంతై.విగత జీవులుగా మారడం పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. స్వర్ణముఖీనదిలో గల్లంతైన వారి ఆచూకీ కోసం అహర్నిశలు శ్రమించి, మృతదేహాలను వెలికి తీయించి, తల్లిదండ్రులకు అప్పజెప్పి, బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జిల్లా యంత్రాంగాన్నిఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. మొంథా' తుఫాన్ దూసుకొస్తోందనీ ప్రజలంతా జాగృతతో ఉండాలని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సూచనల మేరకు నడుచుకోవాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

## శ్రీకాళహస్తి అమ్మవారిని దర్శించుకున్న టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతరామ్



కుప్పం మండలం అక్టోబర్26(ఎల్లోసింగం)

శ్రీకాళహస్తి స్వామి అమ్మవారి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేసిన టీటీడీ ధర్మకర్తలు మండలి సభ్యులు వైద్యం శాంతారామ్ దంపతులు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారిని కలిసి సన్మానించి శ్రీకాళహస్తిలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు, ఎమ్మెల్యే గారు బ్రాహ్మణ సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు, అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మంగళం ప్రభాకర్, నెల్లూరు జిల్లా ఇదర శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోటా చంద్రశేఖర్, నాయి బ్రాహ్మణ సాధికార సమితి నాయకులు వీర రాఘవులు, డి. కృష్ణమూర్తి పాల్గొన్నారు

## దోనుబాయిలో పోలీసుల ర్యాలీ



సీతంపేట అక్టోబర్26(ఎల్లోసింగం)

సీతంపేట మండలంలోని ధోనుబాయి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఆదివారంపోలీసుల అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై షేక్ మస్తాన్ మాట్లాడుతూ పోలీసులు అమరవీరులస్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ త్రినాధరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో లైబ్రేరియన్ మృతి

సీతంపేట అక్టోబర్ 26(ఎల్లోసింగం)

సీతంపేట మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంక్షేమ గురుకులకళాశాలలో లైబ్రరీగా ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె. రామలక్ష్మి కళాశాలలోవిధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుతో కొప్పుకూలి మృతిచెందారు. ఈమె బొక్కుపేట గ్రామానికి చెందిన వారు. ఆమెకు ఇద్దరు పిల్లలుఉన్నారు. రామలక్ష్మి మృతదేహాన్ని జిల్లా కో-ఆపరేటర్ మాణిక్యం, కళాశాలప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

# నల్లదిబ్బ రోడ్డు పనులకు త్వరలో మోక్షం

**-రోడ్డు పరిస్థితిని పరిశీలించిన ఎంపీ.**

**-బీటీ రోడ్డు నిర్మాణానికి హామీ.**

**-ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**





ఏలూరు, (ఎల్లో సింగం

ఏలూరు పట్టణంలో అధ్వానంగా మారిన నల్లదిబ్బ- సాయినగర్ రోడ్డును త్వరలోనే బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి)తో కలిసి శనివారం సాయంత్రం స్థానిక వన్ టౌన్ 1%ద%2 డివిజన్లో పరిధిలో నల్లదిబ్బ రోడ్డు మరియు సాయి నగర్ ఏరియాలోని రోడ్లను పరిశీలించారు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తో కలిసి ఎంపీ ఈ రోడ్డుని పూర్తిగా పరిశీలించారు. కిలోమీటర్ పైగా నడుచుకుంటూ వెళ్లి రోడ్డు పరిస్థితిని పూర్తిగా పరిశీలించిన ఎంపీ, 50 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు కూడా తయారు చేశామని, త్వరలోనే రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, EUDA చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్ జున్నూరి కనక నరసింహారావు, డివిజన్ ఇంచార్జ్ లు తీయాల రవి ప్రసాద్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కులు చట్టాలు పై అవగాహన సదస్సు



సీతంపేట అక్టోబర్ 26(ఎల్లో సింగం)

కురుపాం మండలం నీలకంఠా పురం పురం గ్రామంలో ఆదివారం ఎజెఎసి ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కులు చట్టాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈమేరకు హిమరిక నీలకంఠేశ్వరరావు సభా అధ్యక్షులు గా వహించగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎజెఎసి గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే జయరాజు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజనుల కోసం జి.ఓ నెంబరు 3 ని సుప్రీంకోర్టు కోర్టు కోట్టివేసిసి ఉన్న1/70 చట్టం,పెసా చట్టాలను గిరిజనులు పక్షంగా అమలు చేయటం లేదని ఉన్న చట్టాలను నిర్వీర్యం అవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఉపాధి అవకాశాలకు అత్యంత కీలకమైన జి.ఓ నెంబర్ 3 రద్ధుతో మెగా డిఎస్సీ లో స్థానికంగా ఉన్న గిరిజనులు ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కోల్పోయినా పరిస్థితి ఏర్పడింది అన్నారు.జి.ఒ నెంబర్ 3 స్థానంలో నూతన చట్టం తయారు చేయించటంలో జెఎసి రాష్ట్ర శాఖ తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నూతన చట్టం చేయాలని జయరాజు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా1/70 చట్టం షెడ్యూల్ ప్రాంతంలో నీర్వీర్యం చేయటానికి దుష్ట శక్తులు అనేక రకాల పన్నాగం జరుగుతుంది, 1/70 చట్టాన్ని వ్యతిరేకంగా సురెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ( డిల్లీ) లో స్పెషల్ లీవ్ పిటిషన్ %జ చీశ్%.(1580/2023)గా కేసు వేయటం జరిగింది, దీనిపై ఇప్లీడ్ పిటిషన్ వేసి అడ్డకోవలసిన అవసరం గిరిజన సమాజానికి తక్షణం అవసరం ఉందని పిల్లలుపు నిచ్చారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న వనరులను మరియు భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం జరుగుతోందన్నారు.నీలకంఠాపురం గ్రామ పంచాయతీ కేంద్రం గా 14పంచాయితీలతో కలిపి ప్రేత్యక మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా విన్నవించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అడ్డాకుల మన్మధ రావు,గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల అధ్యక్షుడు అడ్డాకుల నరేష్, పాలకొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హిమరిక మోహనరావు కురుపాం వైస్ ఎంపిపి బిడ్డిక అన్నాజీరావు,బిడ్డిక కదాయి,ఒబ్బంగి సర్పంచ్ కొండగొర్రి అప్పలస్వామి,లాయర్ కొండగొర్రి సుర్యనారయణ, బిడ్డిక రామారావు,పువ్వల ప్రసాద్,యడ్ల సుర్యనారయణ,తాడంగి సత్యన్నారాయణ,వూయక తిరుపతి,ఉర్లక మల్లయ్య పంచాయతీ సర్పంచ్

## ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్



రంపచోడవరం అక్టోబర్ 26(ఎల్లో సింగం ప్రతినిధి):

రానున్నమూడు రోజులు "మోంధా" తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ శ్రీ శుభం నొక్వాల్, ఐఏఎస్ గారు సూచించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బంగాళాఖాతంలో ఏర్పడిన "మోంధా" తుఫాన్ వాయుగుండం ప్రభావం వల్ల రానున్న మూడు రోజుల్లో విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, అగ్నిమాపక, వైద్య మరియు పోలీసు శాఖలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని సబ్ కలెక్టర్ తెలిపారు.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్ నంబర్లు - 6300-772025 / 08864-243561 (రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం) ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.తుఫాన్ సమయంలో విద్యుత్ తీగలు, చెట్లు లేదా కూలిన భవనాల సమీపానికి వెళ్లకూడదని, రాత్రి సమయంలో ప్రయాణాలు చేయకుండా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు వంటి సున్నిత వర్గాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వర్షాల కారణంగా పర్యాటక ప్రాంతాలు మురికిగా మారే అవకాశం ఉన్నందున, మైదాన ప్రాంతాల నుండి పర్యాటకులు వర్షాలు తగ్గే వరకు ఏజెన్సీ ప్రాంతాలకు రాకూడదని ఆయన సూచించారు. పర్యాటకుల భద్రత దృష్ట్యా, దేవీపట్నం మండలం పోచంగండి ఫెర్రీ పాయింట్ వద్ద పాపికొండల పర్యాటక బోటు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.పర్యాటకులు, బోటు యాజమాన్యం, బోటు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలన్నారు. అలాగే పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ మరియు టూరిజం శాఖల అధికారులు ఈ ఆదేశాలను కఠినంగా అమలు చేయాలని, ఎటువంటి అనధికార బోటు ప్రయాణాలను అనుమతించరాదని ఆయన స్పష్టం చేశారు.ఎక్కడైనా వరదలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినట్లయితే, ప్రజలు సంబంధిత మండల తహసీల్దార్లను లేదా రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ను సంప్రదించాలని సబ్ కలెక్టర్ సూచించారు.



ఏలూరు జిల్లా ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::::

ఏలూరు జిల్లా ముదినేపల్లి ఏం.పీ. పుట్టా మహేష్ కుమార్ పర్యటన విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చిన చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఈనెల ది:28న ఏం.పి.పుట్టా మహేష్ కుమార్ మండలంలోని బొమ్మినంపాడు గ్రామంలో మధ్యాహ్నం 4గంటలకు సీ.సీ.రోడ్ ని ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారని,అక్వా రైతులుతొ కలసి పాల్గొని చెరువులు పరిశీలిస్తారని, 4:45నిముషాలకి పెద్దగొన్నూరు గ్రామంలో కే.ఎల్.నారాయణ నివాసంలో ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు,కార్యకర్తలతొ కలసి పరిచయ కార్యక్రమం లో పాల్గొంటారని,సాయంత్రం 5:30నిముషాలకు సింగరాయపాలెం లోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం లో స్వామీ వారిని దర్శిస్తారని, 6:20నిముషాలకి పేరూరు గ్రామంలో సీ.సీ.రోడ్ ని ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారని, రాత్రి 7:30 నిముషాలకి పెనుమల్లి గ్రామంలో బొర్రా చలమయ్య గెస్ట్ హౌస్ లో విందు కార్యక్రమం లో పాల్గొంటారని, ముదినేపల్లి మండలం లోని ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియచేసారు

## తుపాను కారణంగా ఈనెల 27వ తారీకు సోమవారం జరగవలసిన పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) రద్దు చేయడం జరిగింది....



రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్

రంపచోడవరం అక్టోబర్ 26(ఎల్లో సింగం ప్రతినిధి): ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈనెల 27వ తారీకు సోమవారం జరగవలసిన పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) ఈ వారం రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మారుమూల గ్రామాల నుండి గ్రీవెన్స్ కు వచ్చే ప్రజలు గమనించగలరని ఆయన తెలిపారు. ఈ తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున వర్షాలు తగ్గేవరకు మారుమూల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటవద్దని ప్రాజెక్ట్ అధికారి ప్రజలకు తెలిపారు.

# తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రముఖ పారిశ్రామికవేత్త వికృతి శ్రీనివాసరావు



అవనిగడ్డ:ఎల్లో సింగం న్యూస్
మెంథా తుఫాన్ నేపథ్యంలో తీర గ్రామాల ప్రజలు, దివిసీమ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త వికృతి శ్రీనివాసరావు తెలిపారు. తీర గ్రామాల ప్రజలు తుఫాన్ ప్రభావం వీడే వరకూ ఇంటి వద్దనే ఉండాలని కోరారు రోడ్లమీద ఉన్న హోర్డింగులు, కరెంట్ స్తంభాలు పక్కన నిల్చునరాదు ప్రభుత్వం చేస్తున్న అప్రమత్తను తేలికగా తీసుకోవద్దని కోరారు.తుఫాను ప్రభావాన్ని బట్టి ప్రభుత్వం పునరావాస కేంద్రాలును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించి ప్రాణనష్టం జరగకుండా చూడాలని కోరారు.ప్రభుత్వం అందించే సూచనలను పాటించి రైతులు తగు జాగ్రత్తలు ముందే తీసుకోవాలని కోరారుతుఫాన్ ప్రభావం నాలుగు రోజులపాటు ఉంటుందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే మినహా బయటకు రావద్దని, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.26-10-2025 ఆదివారం ఉదయం విజయవాడ గవర్నర్ పేట ప్రెస్ క్లబ్ లో పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కందుల పరమేశ్వర్ గారి ట్రస్ట్ సంవత్సరము పూర్తయిన సందర్భముగా గౌరవనీయులు శ్రీ ఎం. లక్ష్మీ నరసింహారావు గారి (%ణ=వా%) చేతుల మీదుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ 58వ. డివిజన్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అనునిత్యం ప్రజల మధ్య తిరిగి అన్నదాన కార్యక్రమాలు చేస్తున్న డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాకురాలు అవుటుపల్లి విజయ కుమారి గారిని సన్మానించి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది.

# నేడు పీజీఆర్ఎస్ రద్దు

## జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
జిల్లాలో మోస్తారు నుండి భారీ వర్షాలు కుర వనున్న నేపథ్యంలో సోమవారం జరగనున్న పీజీఆర్ఎస్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక )ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డితెలిపారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ ప్రభాకర రెడ్డి వివరిం చారు. కావున దీన్ని ప్రజలు గమనించి సు దూర ప్రాంతాల నుంచి తమ సమస్యలపై వినతులు అందజేయడానికి ప్రధానం కేంద్రా నికి రావద్దని జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు...

## గుల్జార్ భాషకు ఉరుసు ఆహ్వాన పత్రిక అందించిన హైదర్ సాహెబ్




నందలూరు అక్టోబర్,26 (ఎల్లో సింగం ప్రతినిధి)
నందలూరు మండలంలో ఎంతో ప్రసిద్ధి చెందినశ్రీశ్రీశ్రీ హజరత్ ఖ్వాజా సయ్యద్ మఘధూమ్ షా వల్లీ దర్గా ఉరుసు మహోత్సవానికి ఈనెల 31-10-2025 హాజరుకావాలని మాజీ డైరెక్టర్ రోడ్లు భవనాల అభివృద్ధి శాఖ మరియు జేఏసీ సభ్యులు.గండికోట గుల్జార్ భాషను మరియు మాజీ అదనపు ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జానీను మఘధూమ్ షావలి దర్గా పీఠాధిపతి చిన్న గురువులయ్య హైదర్ సాహెబ్ మరియు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్,టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్ బాషా టిడిపి పార్టీ ముస్లిం మైనార్టీ యువనాయకులు పఠాన్ మహర్ ఖాన్,వరల్డ్ హ్యూమన్ రైట్స్ సయ్యద్ జుల్ఫికర్, తదితరులు పాల్గొన్నారు.

# తగలబడ్డ వ్యాను.....





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
రామభద్రపురం మండలం పొట్టావాని కోనే రు వద్ద శనివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాచిపెంటకు చెందిన అప్పలనాయుడు తన బైకుపై బాడంగి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లగేజీ వ్యాను బలంగా ఢీకొట్టడంతో బైకుపై ఉన్న అప్పల నాయుడు ఎగిరి రోడ్డు ప్రక్క పడిపోయాడు. దీంతో అప్పలనాయుడుకు తీవ్ర గాయల య్యాయి. బైకు మాత్రం వ్యాను క్రింద ఇరు క్కుపోయి రోడ్డును బలంగా రాసుకోవడంతో ఆ రాపిడికి పెట్రోల్ ట్యాంక్ దెబ్బతిని క్షణా ల్లో వ్యానులో మంటలు చెలరేగాయి.వ్యాను డ్రైవర్ బయటకు దూకి ప్రాణాలను దక్కిం చుకున్నాడు. తక్షణమే రామభద్రపురం ఎస్ఐ వెలమల ప్రసాదరావు తన పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా వ్యవహరించి అగ్నిమాపక శాఖ సహాయంతో మంటలను అదుపుచేశా రు. గాయపడిన అప్పలనాయుడును చికి త్స కోసం బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు....




విజయవాడ ఎల్లో సింగం న్యూస్
26-10-2025 ఆదివారం ఉదయం విజయవాడ గవర్నర్ పేట ప్రెస్ క్లబ్ లో పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కందుల పరమేశ్వర్ గారి ట్రస్ట్ సంవత్సరము పూర్తయిన సందర్భముగా గౌరవనీయులు శ్రీ ఎం. లక్ష్మీ నరసింహారావు గారి (%ణ=వా%) చేతుల మీదుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ 58వ. డివిజన్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అనునిత్యం ప్రజల మధ్య తిరిగి అన్నదాన కార్యక్రమాలు చేస్తున్న డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాకురాలు అవుటుపల్లి విజయ కుమారి గారిని సన్మానించి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది.

## నందలూరు ఉరుస్ మహోత్సవమునకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు ఆహ్వాన పత్రిక



నందలూరు, అక్టోబర్, 26 (ఎల్లో సింగం ప్రతినిధి)
ఈనెల 31-10-2025 శుక్రవారం జరిగే నందలూరు హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మగ్దుమ్ ఉరుసు మహోత్సవముకు రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమణకి మగ్దుమ్ షా దర్గా ఉరుస్ కమిటీ సభ్యులు దర్గా చిన్న గురువులయ్య సయ్యద్ హైదర్ హుసేని సాహెబ్ తో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్ బాషా టిడిపి పార్టీ ముస్లిం మైనార్టీ యువనాయకులు పఠాన్ మహర్ ఖాన్,వరల్డ్ హ్యూమన్ రైట్స్ సయ్యద్ జుల్ఫికర్, తదితరులు పాల్గొన్నారు.

## కట్టెప్ప మృతి పార్టీకి తీరని లోటు... సిపిఎం



హొళగుంద ఏల్లో సింగం
హొళగుంద మండలం సిపిఎం సీనియర్ నాయకులు జమపూర్ కట్టెప్ప (70) మృతి పార్టీకి తీరనిలోటని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి. హనుమంతు,మండల కార్యదర్శి వెంకటేశులు అన్నారు.ఆదివారం హొళగుంద లోని కట్టెప్ప భౌతికాయానికి పూలమాల వేసి నివాలర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హొలగుంద మండలంలో 1986 లో సిపిఎం మాజీ ఎంఎల్ఏ ఎంఏ.గఫూర్ నాయకత్వంలో పార్టీని స్థాపించి పార్టీ సభ్యుడిగా,హమాలి సంఘం నాయకుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కడవరకు ఎర్రజెండాతో ఉంటూ సెప్టెంబర్ 25న శనివారం అనారోగ్యంతో మృతిచెందడం అందరిని కలచివేసిందని అన్నారు.కట్టెప్ప ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పార్టీ సభ్యుడిగా,హమాలి సంఘం నాయకుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కడవరకు ఎర్రజెండాతో ఉంటూ సెప్టెంబర్ 25న శనివారం అనారోగ్యంతో మృతిచెందడం అందరిని కలచివేసిందని అన్నారు.కట్టెప్ప ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని అయన కుటుంబానికి అండగా పార్టీ ఎల్లవేళలా పనిచేస్తుందని తెలిపారు.కట్టెప్పకు భార్య సోమమ్మా, ముగ్గురు కూతుళ్లు,ఒక కొడుకు ఉన్నారు.నాయకులు క్రిష్ణ,షాకీర్,మల్లయ్య,నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ కనక దుర్గమ్మవారి అన్న సమారాధనకు

## కంబాల 4 లక్షల 6 వేలు రూపాయలు విరాళం

**రంపచోడవరం అక్టోబర్ 26( ఎల్లో సింగం ప్రతినిధి):**
గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, ఇటీవల నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమం నిమిత్తం ఆదివారం కమిటీ సభ్యులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు 4 లక్షల 6 వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవిచౌక్ కనకదుర్గమ్మ నూతన రథం తయారీకి 50 లక్షలు రూపాయలు ఆలయం వద్ద ఇటీవలే నిర్వహించిన నవరాత్రి మహోత్సవాల లైటింగ్ కు 10 లక్షలు, అలాగే హోమాలు, పూజలకు ఐదు లక్షల రూపాయలు, ఎల్ఈడీ స్క్రీన్లు లకు ఆరు లక్షలు, బహుమతులకు రెండు లక్షలు రూపాయలు, దాదాపు కనక దుర్గమ్మవారికి 80 లక్షలు రూపాయలు వరకు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నవరాత్రి మహోత్సవలు పురస్కరించుకొని నిర్వహించిన అన్న సమారాధనలో లోటు పాట్లు ఏమైనా ఉంటే తాను బరిస్తానని ప్రకటించానని, దీనిలో భాగంగా 4 లక్షల 6 వేలు



రూపాయలు లోటు వచ్చిందని కమిటీ సభ్యులు తెలపగా 2లక్షల యాభై వేలు నగదు, లక్ష యాభై ఆరు వేలు రూపాయలు చెక్ మొత్తం 4 లక్షల 6 వేలు రూపాయలు విరాళం అందజేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# సేవా సంస్థ బలోపేతానికి సభ్యుల సహకారం ముఖ్యం

### - మానవతా చిట్వేల్ శాఖ నెలవారీ సమావేశం శాంతి రథం వివరాలు గ్రూప్‌లో ఉంచాలని తీర్మానం

**చిట్వేల్, అక్టోబరు 26: ఎల్లో సింగం ప్రతినిధి**
సభ్యుల సంపూర్ణ సహకారంతోనే మానవతా సంస్థ తన సేవా కార్యక్రమాలను బలోపేతం చేసుకోగలుగుతుందని సంస్థ సభ్యులు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మానవతా చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సాయి వికాస్ పాఠశాల నందు నెలవారీ సమావేశాన్ని నిర్వహించారు.

**-ముఖ్య తీర్మానాలు:**
ఈ సందర్భంగా సంస్థ సభ్యులు సేవలు, నిర్వహణకు సంబంధించిన ముఖ్య అంశాలపై చర్చించారు:సేవా విస్తరణ: బాధ్యత కుటుంబాలకు నైతిక, ఆత్మీయ సహకారాలు మరియు సేవా కార్యక్రమాలు అందించేందుకు సభ్యులందరూ చురుకైన సహకారాన్ని అందించాలని కోరారు.సభ్యత్వ రుసుము: సంస్థ నిధుల కోసం సభ్యత్వ రుసుము డిపాజిట్లులిలి సకాలంలో పూర్తిచేసేలా సభ్యులు తోడ్పాటు ఇవ్వాలని



విజ్ఞప్తి చేశారు.పారదర్శకత: మరణించిన వారికి శాంతి రథం మరియు బాడీ ఫ్రీజర్ సేవలు అందించేటప్పుడు, వారి వివరాలను వెంటనే గ్రూపులో పొందుపరచాలని సభ్యులు తీర్మానించారు.సంస్థ సేవలను నిరంతరం కొనసాగించడానికి ప్రతి సభ్యుడు సహకరించాలని ఈ సమావేశంలో సభ్యులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# తూఫాను హెచ్చరిక: హోర్డింగ్ బోర్డుల విషయమై ఎస్సై ముందస్తు సూచనలు

**-షాపుల యజమానులకు జాగ్రత్తలు చెప్పిన చిట్వేల్ ఎస్సై**

**-ప్రమాదం జరగకుండా గట్టిగా అమర్చుకోవాలని ఆదేశం**

**చిట్వేల్, అక్టోబరు 26: ఎల్లో సింగం ప్రతినిధి**
రాబోయే తూఫాను ప్రభావం, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి హాని కలగకుండా ఉండేందుకు చిట్వేల్ ఎస్సై ఆదివారం ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.పట్టణంలోని కిరాణా, ఫ్యాన్సీ, బట్టల షాపులు మరియు ఇతర వ్యాపార సంస్థల యజమానులకు ఎస్సై ప్రత్యేకంగా సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా, వారి షాపుల పైన ఏర్పాటు చేసిన హోర్డింగ్ బోర్డులు తూఫాను, వర్షం ప్రభావంతో పైనుండి క్రింద పడి ప్రజలకు ప్రమాదం కలిగించే అవకాశం ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో, ముందు జాగ్రత్తగా తమ హోర్డింగ్ బోర్డులను




గట్టిగా, సురక్షితంగా అమర్చుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఎస్సై షాపుల యజమానులను ఆదేశించారు. ప్రజా భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఈ సూచనలను తప్పక పాటించాలని ఆయన కోరారు.

# సెల్ టవర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలి: జిల్లా కలెక్టర్

### -చల్లపల్లి మండలంలో బిఎస్ఎన్ఎల్, జియో టవర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చల్లపల్లి, ఎల్లో సింగం**
ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు మోంతా తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, సమాచార వ్యవస్థకు సంబంధించిన సెల్ టవర్ల సక్రమ నిర్వహణకు అవసరమైన పవర్ బ్యాక్అప్, జనరేటర్లు, డీజిల్ ఇంధనం సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ చల్లపల్లి మండలంలోని రామానగరం, చల్లపల్లిలో బిఎస్ఎన్ఎల్, జియో టవర్లను సందర్శించి పరిశీలించారు. రామానగరంలోని బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజిలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ను సందర్శించి కండిషన్ ను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బ్యాటరీ పవర్ బ్యాకప్ గురించి ఆరా తీసి, అది ఎంత సమయం వరకు వస్తుందని, అదేవిధంగా జనరేటర్ సక్రమంగానే పనిచేస్తుందా అని, అవసరమైన డీజిల్ ఇంధనాన్ని సిద్ధంగా ఉంచుకున్నారా అని కలెక్టర్ అడిగారు. బ్యాటరీ పవర్ బ్యాక్అప్ ఆరు గంటల వరకు వస్తుందని, జనరేటర్ మంచి కండిషన్ లోనే ఉందని చెబుతూ ప్రస్తుతం 150 లీటర్ల డీజిల్ ఇంధనాన్ని సిద్ధంగా ఉంచుకున్నట్లు కలెక్టర్కు తెలిపారు. చల్లపల్లి డివిజన్లో బిఎస్ఎన్ఎల్ తోపాటు నాన్ బిఎస్ఎన్ఎల్ టవర్లు కలిపి మొత్తం 26 వరకు ఉన్నాయని ఆయనకు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ జనరేటర్ పనితీరును పరిశీలించేందుకు దానిని స్టార్ట్ చేయించి పరిశీలించారు. కండిషన్ బాగానే ఉందని, ఎలాంటి ఇబ్బందులు




పడకుండా ఉండేందుకు ముందస్తుగానే మరింత డీజిల్ ఇంధనాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం ఆయన చల్లపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై చల్లపల్లి డివిజన్లో సెల్ టవర్ల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు.చల్లపల్లి మండల ప్రత్యేక అధికారి, జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, చల్లపల్లి బిఎస్ఎన్ఎల్ జేఈ బి వెంకట రమణ, తదితరు అధికారులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



**హొళగుంద ఎల్లో సింగం న్యూస్**
కార్తీకమాసం మొదటి ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిటకిట వాడిందని ఆలయ అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ తదితర విశిష్ట పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు కార్తీకమాసం సందర్భంగా మహిళలు దీపాలు అంటిస్తూ మెకాళ్ల మెట్లు ఎక్కుతూ గిరి పైకి చేరారు వచ్చిన భక్తాదులకు అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి పూజలు నిర్వహించారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

# 27వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు



**విజయవాడ, ఎల్లో సింగం**
మొంథా తుపాను నేపథ్యం లో వాతావరణ శాఖ హెచ్చరికల దృష్టిలో పెట్టుకుని, ఈ నెల 27వ తేదీన నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం రద్దు చేశారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 వ తేదీ నుండి 29 తేదీ వరకు భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఈ నేపథ్యం లో అధికారులు అందరూ క్షేత్ర స్థాయి లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉన్న కారణంగా, ప్రజల భద్రత దృశ్య ఈ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేశామని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాల్సిందిగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రకటన లో కోరారు.

# మంగినపూడి బీచ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, ఎల్లో సింగం**
ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగినపూడి బీచ్ ను సందర్శించి అక్కడి వాతావరణ పరిస్థితులను పరిశీలించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న భారత వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో ఆయన సముద్ర తీరాన్ని సందర్శించి అలలు తాకిడిని పరిశీలించారు. తీర ప్రాంతంలోని మత్స్యకారులు వేట కోసం సముద్రంలోకి వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. బీచ్ ప్రాంతంలో పర్యవేక్షణలో ఉన్న భద్రత పోలీస్ సిబ్బందితో మాట్లాడి సందర్శకులు ఎవరినీ కూడా లోపలకు అనుమతించవద్దని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, మత్స్య శాఖ జిల్లా అధికారి అయ్యా నాగరాజా, రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తిరుపతి అభివృద్ధి టిడిపితో పురుడు పోసుకుంది

- వైసిపి చీప్ పాలిటిక్స్ మానుకోవాలి
- గ్రేటర్ ఆలోచన చంద్రబాబుదే
- టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్

తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతి ప్రాంత అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే పురుడు పోసుకుందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడుల హయాంలో తిరుపతిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో వైసిపి కార్పొరేటర్ల తీరు హాస్యాస్పదంగా ఉందని చెప్పుకొచ్చారు. గ్రేటర్ ఆలోచన చంద్రబాబు నాయుడు దేనని, అలాంటిది ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి ప్రచారం చేయడాన్ని తప్పు పట్టారు. గ్రేటర్ చేయాలన్న ఆలోచనతోనే గత టిడిపి హయాంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు అన్ని కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. వైసిపి చీప్ పాలిటిక్స్ చేస్తోందని, వీటిని ఆపకపోతే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని, ఇప్పటికే ప్రజా తీర్పు ద్వారా వైసిపిని ఓట్లతో ప్రజలు బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిదీ రాజకీయం చేస్తూ వైసిపి పబ్బం గడుపుకుంటోమ్దని ఆరోపించారు. అందరి అభిప్రాయాలను తీసుకొని గ్రేటర్ ప్రతిపాదనను ప్రభుత్వం ముందుకు తీసుకు వెళుతుందని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ను పూర్తి చేయకుండానే కరుణాకర్ రెడ్డి ఫోటోలు దిగి హంగామా చేసుకున్నారని, ఆ స్థలాన్ని తుడాకు కేటాయించి.. ఆర్సి రోడ్డులోని రైతు బజార్ పక్కన ఉన్న స్థలంలో మున్సిపల్ కార్పొరేషన్ భవనాన్ని నిర్మించాలని ఆనాడే తీర్మానించామన్నారు. అయితే వైసిపి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఇక్కడే బిల్డింగును కట్టేందుకు సిద్ధపడిందన్నారు. అయితే8 వాటిని పూర్తి చేయకుండా అలాగే వదిలేసారన్నారు. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వం తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే తిరుపతిలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి తిరుపతిలో ఏం అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో వైసిపి కార్పొరేటర్లు ఇష్టానుసారంగా వ్యవహరించారని,




అజెండాలో ఉన్న అంశాలను చర్చించకుండానే 100వ అంశాన్ని చర్చించాలని పట్టుపట్టడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు.ముందస్తుగానే ప్లకార్డులు తెచ్చుకొని గ్రేటర్ కు వైసిపి మద్దతు తెలుపుతోందని... కూటమి నాయకులు గ్రేటర్ కు వ్యతిరేకమంటూ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముందస్తు ప్రణాళికతోనే వైసిపి డ్రామాలు ఆడుతోందని విమర్శలు గుప్పించారు. గ్రేటర్ కు ఎవరు వ్యతిరేకం చెప్పలేదని... అసలు చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకే ఈ అంశాన్ని అజెండాలో పొందుపరిచారని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవడమే వైసిపి అజెండాగా పెట్టుకుందని ఎద్దేవా చేశారు. ఇకనైనా అభివృద్ధిని అడ్డుకోవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు పాఠకం వెంకటేష్, సుబ్బు యాదవ్, గంజి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఈ నెల 29న గుడిపాల మండలంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

## జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సీనియర్ జనసేన పార్టీ చిత్తూరు జిల్లా నేత పగడాల శశికాంత్.

చిత్తూరు (ఎల్లో సింగం)

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈనెల 29న గుడిపాల మండలంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించినట్లు సీనియర్ జనసేన పార్టీ చిత్తూరు జిల్లా నేత పగడాల శశికాంత్ తెలియజేశారు. ఇందులో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రెండు రోజుల చిత్తూరు ఉమ్మడి జిల్లాల పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్. ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో గుడిపాల మండలంలో నిర్వహించ తలపెట్టిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీనియర్ జనసేన పార్టీ చిత్తూరు జిల్లా నేత డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.పార్టీ శ్రేణులంతా సమిష్టిగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినట్లు వివరించారు. అదే సమయంలో ప్రజా సంక్షేమాన్ని కోరి కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న మంచి పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపినట్లు ఆయన వెల్లడించారు. పార్టీ అధిష్టానం సూచనల మేరకు ఉన్నత ఆశయంతో నిర్వహిస్తున్న జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, తమ ఐక్యతను చాటాలని ఈ సందర్భంగా పగడాల శశికాంత్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను మంత్రితో కలిసి ఆవిష్కరించిన వారిలో జనసేన నేతలు కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం పాలక



మండలి సభ్యులు,డాక్టర్ నరేష్, డాక్టర్ పసులేటి హరిప్రసాద్, సుభాషిని, తాతంశెట్టి నాగేంద్ర, కిరణ్ రాయల్, మై ఫోర్స్ మహేష్, రాజారెడ్డి, దేవర మనోహర్ , తపసి మురళి రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఉచిత మెగా హెల్త్ కాంప్ కుప్పం మండలం చెక్కునతం

కుప్పం ఎల్లో సింగం

కుప్పం మండలంలోని చెక్కునత్తం పంచాయతీ లో శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్ డా. సుధీర్ గారి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది , గౌరవ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కుప్పం కడ చైర్మన్ డా. శ్రీ కంచర్ల శ్రీకాంత్ గారి సహకారంతో, %ూవీఖ% ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు సూచనలతో, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి సమక్షంలో జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరంలో సుమారు 250 మంది పేషెంట్లు ఉపయోగించుకున్నారు .అదేవిధంగా మెరుగైన వైద్యం, ఆపరేషన్లకు, స్కానింగ్ లకు దాదాపు 50 మంది రెఫర్ చేయడం జరిగింది. ఈ శివరం కు ముఖ్య అతిధులుగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ శ్రీ పిఎస్ మునిరత్నం , డి.ఎస్.పి పార్థసారథి , కుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ , మాజీ %ఖఎఒ% చైర్మన్. సత్యేంద్ర శేఖర్ మాజీ ఎంపీపీ సాంభశివం, డాక్టర్ వెంకటేష్ , సర్పంచ్ %యని% సంతోష్ , కో క్లస్టర్ ఇంచార్జి వేడి, స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియ నర్సింగ్ హోమ్ వైద్య బృందం, మరియు హాస్పిటల్ టెక్నీషియన్లు, నర్సులు, హాస్పిటల్ పిఆర్వోలు, పాల్గొనడం జరిగింది, క్యాంపు కు వచ్చి హెల్త్ చెకప్ చేసుకున్న వారందరికీ ఉచిత మెడిసిన్ లు అందించడం జరిగింది, ఈ క్యాంపుకు సహకరించిన పార్టీ అధి నాయకులకు,స్థానిక సచివాలయం అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులకు, గ్రామస్తులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు డా. సుధీర్ గారు... ఇంత గొప్ప అవకాశం మా గ్రామంలో కల్పించినందుకు, శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్ వారి యాజమాన్యానికి, మరియు పాల్గొన్న సిబ్బందికి, డాక్టర్లకి ప్రత్యేక ధన్యవాదాలు...



# సర్వీస్ రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సు రావాలి

సీతంపేట అక్టోబర్ 26(ఎల్లోసింగం)

సీతంపేట మండలంలో కేదారిపురం బస్సు సర్వీస్ రోడ్డు దోనుబాయి పోల్ల గడిగుజ్జి మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలని మాజీ ఎంటిసి మండంగి ప్రకాశం తో పాటు వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు .కేదారిపురం బస్సు సర్వీస్ రహాదారి దోనుబాయి పోల్ల నుండి వచ్చే ఆర్టీసీ బస్సు సర్వీస్ రోడ్డు మీదుగా రాకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. దోనుబాయి పోల్ల నుండి వచ్చే ఆర్టీసీ బస్సు దారపాడు కిల్లాడు మీదగా వెళ్తుండంతో పోల్ల తదితర గ్రామాల ప్రయాణికులను గడిగుజ్జి సెంటర్ దించి వెళ్తున్నారు. సర్వీస్ రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో బస్ షెల్టర్లు నిరుపయోగంగా మారాయి.మానాపురం దుగ్గి కిల్లాడు మీదగా వెళ్తుండంతో పోల్ల తదితర గ్రామాల ప్రయాణికులను గడిగుజ్జి సెంటర్ దించి వెళు న్నారు. సర్వీస్ రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో బస్ షెల్టర్లు నిరుపయోగంగా మారాయి.మానాపురం దుగిరాయిలంక పనసమానుగూడ పోల్ల పరిధిలోని గ్రామలుప్రజలు ఇక్కడి నుండే ప్రయాణిస్తుంటారు. ఆర్టీసీ అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.





# మెంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి రంపచోడవరం మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్

రంపచోడవరం అక్టోబర్ 26(ఎల్లో సింగం ప్రతినిధి): మెంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి రంపచోడవరం మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో లోతట్టు గ్రామాల ప్రజలు తుఫాన్ ప్రభావం వీడే వరకూ ఇంటి వద్దనే ఉండాలని కోరారు.రోడ్లమీద ఉన్న హోర్డింగులు, కరెంట్ స్తంభాలు పక్కన నిల్చునరాదనీప్రభుత్వం చేస్తున్న అప్రమత్తను తేలికగా తీసుకోవద్దని ఈ సందర్భంగా కోరారు. తుఫాను ప్రభావాన్ని బట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు రంపచోడవరం ఐ టీ డి ఐ పునరావాస కేంద్రాలును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించి ప్రాణనష్టం జరగకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించి ప్రాణనష్టం జరగకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం అందించే సూచనలను పాటించి రైతులు తగు జాగ్రత్తలు ముందే తీసుకోవాలని కోరారు. తుఫాన్ ప్రభావం నాలుగు రోజులపాటు ఉంటుందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే మినహా బయటకు రావద్దని, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాతా శిశు మరణాలకు కారుకులైన వారిపై క్రిమినల్ ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## .........కుంజా శ్రీను

**-నాకు జరిగిన అన్యాయం మరే కుటుంబానికి జరగకూడదు, నా భార్య, బిడ్డ మృతికి కారుకులైన వారిని శిక్షించే వరకు పోరాడుతా కోటం రాజన్న దొర**

**- డాక్టర్లపై చర్యలు కోరుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

రంపచోడవరం అక్టోబర్ 26 ఎల్లో సింగం ప్రతినిధి): రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా నరసాపురం గ్రామానికి చెందిన కోటం బాపనమ్మ ఏ కోసు బాపనమ్మ మరియు పుట్టిన బిడ్డ మృతికి కారకులైన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సిబ్బందిపై క్రిమినల్ చర్యలు మరియు ఎస్సీ / ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు మృతురాలి భర్త కోటం రాజన్న దొర శనివారం నాడు పాడేరు అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా బాపనమ్మ భర్త కోటం రాజన్న దొర మాట్లాడుతూ నా భార్య మరియు నా బిడ్డ మృతి చెందటానికి రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డాక్టర్లదే 100 శాతం తప్పిదమని నాకు జరిగిన అన్యాయం మరే కుటుంబానికి జరగకూడదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. నా భార్య బిడ్డలను చంపినట్లే ఇదే ఏరియా ఆసుపత్రిలో చాలామందిని ఈ డాక్టర్లు నిర్లక్ష్యంతో చంపేశారని ఆయన తెలిపారు. నాకు నా కుటుంబానికి విషాదాన్ని మిగిలించిన ఈ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఊరుకునేది లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను చేస్తున్న న్యాయపోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇంత అన్యాయం జరిగిన అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని తన కుటుంబాన్ని ఓదార్చడానికి గాని అసలు ఏం జరిగిందో తెలుసుకోవటానికి కూడా రాకపోవడం ఇంకా బాధాకరమని అధికారులంతా ఒకటేనని, గతంలో మాతా శిశు మరణాలు జరిగినప్పుడు కూడా ఈ డాక్టర్లను అధికారులే కాపాడారని ఆయన ఆరోపించారు. నా భార్య బిడ్డలు మృతి చెందటానికి కారుకులైనటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయకపోతే అవసరమైతే



అధికారుల మీద కూడా కోర్టుకు వెళ్తానని ఆయన తెలియజేశారు.

# ఐటిడిఏ రంపచోడవరం ముట్టడికి హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్,

## భారత్ ఆదివాసి పార్టీ మద్దతు..బాలు అక్కిస

రంపచోడవరం అక్టోబర్ 26 (ఎల్లో సింగం ప్రతినిధి): సుదీర్ఘకాలంగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలపైఏఐకేఎంఎస్ రంపచోడవరం డివిజన్లో తలపెట్టబోయే ఆందోళనకు హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస, భారత్ ఆదివాసి రంపచోడవరం నియోజకవర్గం ఇన్చార్జి మద్దిలేటి అంజిరెడ్డి మద్దతు తెలియజేశారు.

**డిమాండ్స్**

1. రంపచోడవరం మండలం రంపచోడవరం సమీపంలో ఉన్న పందిగుంట భూములు 27 సంవత్సరాలగా పొజిషన్లో ఉంటూ సాగు చేస్తున్న ఆదివాసీలకు పట్టాలి ఇవ్వాలి. అలాగే అడ్డతీగల మండలం దాన్యం పాలెం చిన్న మొలకలగడ్డ పెద్ద మనకున్న గడ్డ దేవీపట్నం మండలం ఎం రావిలంక చిన్న బియ్యంపల్లి 2. రంపచోడవరం డివిజన్ లో నివసిస్తున్న ఆదివాసీలకు హౌసింగ్ కు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలి అలాగే అందరికీ గృహాలు మంజూరు చేయాలి అదేవిధంగా 2016 -17 సంవత్సరంలో నిర్మించిన ఇల్లుకు బిల్లులు మంజూరు చేయలా అసంపూర్తిగా ఉన్న ఇల్లు పూర్తిగా నిర్మాణం చేపట్టాలి

3. రంపచోడవరం ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ప్రకటన చేయాలి

4. కోర్టు రద్దు బచ్చున జీవో నెంబర్ మూడు స్థానంలో ప్రత్యేకమైన జీవో తీసుకువచ్చి 100% ఉద్యోగులకు ఆదివాసీలకు ఇవ్వాలి 5. రంపచోడవరం అసెంబ్లీ నియోజవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి రోడ్లు ఏర్పాటు చేయాలి అదే విధంగా తప్పనిసరిగా ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సదుపాయాలు ఏర్పాటు చేయాలి

6. పది ఎకరాల భూమి ఉన్నవారికి రద్దుపరిచిన వెతంతు వికలాంగుల అన్ని రకాల పెన్షన్లు, రేషన్ తిరిగి మంజూరు చేయాలి

7. ఏజెన్సీలో నాటుసారా తయారీ అమ్మకాలు, బెల్ట్ షాపులు పై ఉక్కు పాదం మోపాలి 8 పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరహారం హక్కుగా తక్షణ అందించాలి

9. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు పరచాలి

10.పంచాయితీ, అంగన్వాడీ భవనములు శిథిలావస్థలో ఉన్న వాటిని పుర నిర్మాణం చేపట్టాలి

11. ప్రమాద వైశాత్తు కుటుంబ పెద్ద మరణిస్తే తక్షనం పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చేలా ఏర్పాటు చేయాలి

12. జల్ జీవన్ మిషన్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి. 13. పాపికొండలు అభయ అరణ్యం ను రద్దు పరచాలి

14. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి హామీ పథకంలో తప్పనిసరిగా ఒక కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి

15. రంపచోడవరం డివిజన్లో మాత శిశు మరణాలు తక్షణం అరికట్టాలి మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కళ్ళకి 50 లక్షలు నష్టపరిహారం అందించాలి

16. ఉపాధి హామీ పథకంలో తప్పనిసరిగా ఒక కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి

ఈ కార్యక్రమానికి ప్రజలు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఆదివాసి రైట్స్ ఫోరం అద్యక్షులు ఇక నరసన్న దొర ఆదివాసి డెవలప్ ఫొరం అధ్యక్షులు చల్లం వీరబాబు పాల్గొన్నారు

# మెగా గ్యాస్ అవగాహన ప్రకటన

## అవనిగడ్డ, నాగాయలంక మరియు కోడూరు ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి

అవనిగడ్డ,ఎల్లో సింగం న్యూస్
మండ తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు సమాచారం

ప్రియమైన వినియోగదారులారా,

27.10.2025 నుండి 29.10.2025 మండ తుఫాన్ ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితులు వలన మెఘా గ్యాస్ అందిస్తున్న PNG (Piped Natural Gas) సదుపాయాలకు ఎటువంటి అంతరాయం లేదా ఇబ్బందులుకలిగిన తెలియజేవలసిందిగా కోరుచున్నాము.మా సాంకేతిక బృందం అన్ని ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేస్తోంది. వినియోగదారుల భద్రత మరియు మా సాంకేతిక బృందం అన్నిప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేస్తోంది. వినియోగదారుల భద్రత మరియునిరంతర గ్యాస్ సరఫరా మా అత్యంత ప్రాధాన్యత. మా మెఘా గ్యాస్ సిబ్బంది 24/7 అందుబాటులో ఉంటారు. ఏవైనా సందేహాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైన పక్షంలో వెంటనే మమ్మల్ని సంప్రదించండి.

# కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మచిలీపట్నం, ఎల్లో సింగం
మొంత తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో కలెక్టరేట్ తో సహా డివిజన్ మండల కేంద్రాల్లో కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.నగరంలోని కలెక్టర్ వారి కార్యాలయంలో 08672 252572 , మచిలీపట్నం ఆర్డిఓ కార్యాలయంలో 08672 252486, గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో 08674 243693, ఉయ్యూరు ఆర్డిఓ కార్యాలయంలో 08676 232589 ఫోన్ నెంబర్లతో కంట్రోల్ విభాగాలు నిరంతరం పనిచేస్తాయన్నారు. అలాగే అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ విభాగాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు ఎవరైనా సరే తుఫాను సంబంధిత సమాచారం తెలుసుకోవాలన్నాగాని, వారికి తెలిసిన సమాచారం తెలపాలన్నాగాని , ఏదైనా సహాయక చర్యలు తీసుకోవాలనా గాని పై తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించాలని



జిల్లా కలెక్టర్ తెలిపారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in